

manisakshitelugudaliy@gmail.com

మణి సాక్షి

MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు | సంచలన దిన పత్రిక

Published from Hyderabad, Mahaboob Nagar, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Kurnool, Chittoor, Visakhapatam, Prakasham

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

96184 67971

సంపుటి 03 , సంచిక : 33 ఆదివారం 18 - 10 - 2026 , పేజీలు : 04, వెల : రూ 2/, సర్క్యూలేషన్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

దళితులు, గరిజనులు, మైనార్టీలే 'సర్' అసలైన లక్ష్యం మధు యాష్కీ

మోదీ ప్రభుత్వం 13 కోట్ల ఓట్లను తొలగించిందన్న మధు యాష్కీ

'సర్' ప్రక్రియ ద్వారా ఈ తొలగింపు జరిగిందని వెల్లడి

రాజ్యాంగ పరిరక్షణ కోసమే తమ పోరాటమని స్పష్టీకరణ



ఏఐసీసీ ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ూ×=) పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను అక్రమంగా తొలగించారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన... తొలగించిన ఓట్లలో ఎక్కువ శాతం దళితులు, ఆదివాసీలు, మైనారిటీ వర్గాలకు చెందినవే ఉన్నాయని అన్నారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని, దాని పరిరక్షణ కోసమే 2017లో రాహుల్ గాంధీ ప్రొఫెషనల్స్ కాంగ్రెస్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ పోరాటం కాంగ్రెస్ భవిష్యత్తు కోసం కాదని, దేశ ప్రజల భవిష్యత్తు కోసమని ఆయన స్పష్టం చేశారు.

అయితే, ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ చేస్తున్న ఈ ఆరోపణలను భారత ఎన్నికల సంఘం గతంలోనే ఖండించింది. 13 కోట్ల ఓట్లను తొలగించారనడం అవాస్తవమని,


ఎల్లమ్మ చెరువుకు కొత్త శోభ

సిద్దిపేట జిల్లాలోని ఎల్లమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా చేస్తాం: మంత్రి పొన్నం

హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

సిద్దిపేట, అక్టోబర్ 17: హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువును, గ్లాస్ బ్రిడ్జిని, సమీపంలోని గుట్టను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఎల్లమ్మ చెరువు వద్ద చేపట్టిన సుందరీకరణ పనులను, పండుగ ఏర్పాట్లను మంత్రి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సద్దుల బతుకమ్మ వేడుకల కోసం చెరువు వద్ద ఘనంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని.. పట్టణానికి కబడ్డీ అకాడమీతో పాటు స్విమ్మింగ్ పూల్ కూడా మంజూరైనట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పర్యాటక అభివృద్ధి ద్వారా ప్రాంతానికి మరింత గుర్తింపు తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే, 2007లో శంకుస్థాపన చేసిన

బీజేపీకి నచ్చని ఓట్లను తొలగిస్తున్నారు.. 'సర్' ప్రక్రియపై మహేశ్ కుమార్ గౌడ్

'సర్' ప్రక్రియలో లోపాలున్నాయన్న టీపీసీసీ చీఫ్

ఓటర్ల జాబితా సవరణలో నిబంధనలు పాటించడం లేదని విమర్శలు

వ్యక్తి మరణిస్తే ఓటు తొలగించాలని, వేరే ప్రాంతానికి మారితే బదిలీ చేయాలని సూచన

ఎన్నికల సంఘం స్వతంత్రతపై ఆందోళన



ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్రర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో తీవ్ర లోపాలున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఈ ప్రక్రియలో పారదర్శకత లేదని, తనకు కూడా నోటీసు వచ్చిందని వెల్లడించారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఓటర్ల జాబితా సవరణలో నిబంధనలను సరిగా పాటించడం లేదని విమర్శించారు. ఓ వ్యక్తి మరణిస్తే వారి ఓటును తొలగించాలని, వేరే ప్రాంతానికి మారితే ఓటును బదిలీ చేయాలని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. అయితే, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి నచ్చని ఓట్లను ఏకపక్షంగా తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈడీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై ప్రయోగిస్తున్న బీజేపీ.. ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా తన రాజకీయ ప్రయోజనాల కోసం


డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ఉక్కుపాదం: డీజీపీ ఆనంద్

మాదక ద్రవ్యాల నిరోధానికి ఎన్నో చర్యలు తీసుకున్నామని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం మోపుతున్నామని పేర్కొన్నారు.

హైదరాబాద్, అక్టోబరు 17: మాదక ద్రవ్యాల నిరోధానికి ఎన్నో చర్యలు తీసుకున్నామని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ (ువశ్రీఖఅస్త్రుఖు ణ+ా జఎ ూఖుఅఎ) వ్యాఖ్యానించారు. మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం మోపుతున్నామని పేర్కొన్నారు. 2029 డిసెంబర్ 31వ తేదీలోగా డ్రగ్స్ రహిత దేశంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. అందుకోసం ఎన్నో కార్యక్రమాలు, వ్యూహాలను మనం చూడబోతున్నామని తెలిపారు. డ్రగ్స్ హానికరమని.. ఇవి దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని యువతకు డీజీపీ పిలుపునిచ్చారు. రాష్ట్రీయ ఏక్తా దివస్--2026 సందర్భంగా ఈరోజు (శనివారం) ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో జాతీయ మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణలో మాదకద్రవ్యాల నిర్మూలన, డ్రగ్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీజీపీ సీవీ ఆనంద్ హాజరై, ప్రసంగించారు. ఆరు రోజుల క్రితం వివిధ రాష్ట్రాల్లో ఈ ర్యాలీ ప్రారంభమైందని వెల్లడించారు. ఈ ర్యాలీలో ఐదు రాష్ట్రాల వారు పాల్గొన్నారని అన్నారు. ఐదు రోజుల తర్వాత ఈ ర్యాలీ నేడు హైదరాబాద్ చేరుకుందని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. తెలంగాణ నుంచి ఏడుగురు మోటార్ సైకిల్ ర్యాలీలో జాయిన్ అవుతారని చెప్పారు. అక్టోబర్ 30వ తేదీన ఈ ర్యాలీ గుజరాత్ రాష్ట్రం కెవాడియా చేరుకుంటుందని తెలిపారు. ఆరోజు కెవాడియాలో జరిగే సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జన్మదిన వేడుకల్లో పాల్గొంటారని అన్నారు. భారతదేశంలో ఎన్నో సంస్కృతి సంప్రాదాయాలు ఉన్నాయని తెలిపారు. మనం అందరం భారతీయులమని చాటి చెప్పేందుకే ఈ ఏక్తా దివస్ ర్యాలీ నిర్వహిస్తున్నామని వివరించారు. నషా ముక్త్ భారత్ థీమ్ పేరుతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

డ్రగ్స్ దుష్ప్రభావాలపై ఈగల్ ఫోర్స్ ప్రత్యేక దృష్టి..

కాగా, రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా నిర్వహించనున్న జాతీయ మోటార్‌సైకిల్ ర్యాలీని డీజీపీ సీవీ ఆనంద్ ప్రారంభించారు. డ్రగ్స్ దుష్ప్రభావాలపై యువతకు, విద్యార్థులకు అవగాహన కల్పించడంపై ఈగల్ ఫోర్స్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచారంలో భాగంగా ఆయా విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ గచ్చిబౌలిలో యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమం చేపట్టారు.

మెహదీపట్నం మీదుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ఈ ర్యాలీ చేరుకోనుంది. అలాగే, సంగారెడ్డి జిల్లా కందిలోని ఐఐటీలో యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించనున్నారు. పటాన్‌చెరు మీదుగా ఐఐటీ కందికి మోటార్‌సైకిల్ ర్యాలీ చేరుకోనుంది. అక్కడి నుంచి కర్ణాటకలోని జహీరాబాద్ ఉమ్దాబాద్ వైపు ర్యాలీ కొనసాగనుంది. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈగల్ ఫోర్స్ ప్రధాన ఉద్దేశంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

బిస్కెట్ల తయారీలో పశువుల దాణా.. తయారీ సంస్థపై ఎఫ్ఎస్ఎస్ఏఐ కఠిన చర్యలు!

ప్రియగోల్డ్ బిస్కెట్లలో పశువుల దాణా వాడినట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆరోపణ

తయారీ సంస్థ సూర్య ఫుడ్ అండ్ ఆగ్రోపై ప్రాసిక్యూషన్‌కు ఆదేశం

తనిఖీల్లో పరిశుభ్రతా లోపాలు, ఇతర ఉల్లంఘనలు గుర్తింపు

ఇప్పటికే కంపెనీ ఫుడ్ సేఫ్టీ లైసెన్స్‌ను రద్దు చేసిన అధికారులు

దొడ్ల డెయిరీతో సహా పలు సంస్థలపైనా చర్యలు తీసుకున్న ఎఫ్ఎస్-ఎస్ఏఐ

దేశవ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం పొందిన 'ప్రియగోల్డ్' బిస్కెట్ల తయారీలో పశువుల దాణా వినియోగిస్తున్నట్లు భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) సంచలన ప్రకటన చేసింది. ఈ తీవ్రమైన నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినందుకు గాను, ప్రియగోల్డ్ తయారీ సంస్థ అయిన 'సూర్య ఫుడ్ అండ్ ఆగ్రో లిమిటెడ్'పై ప్రాసిక్యూషన్ ప్రారంభించేందుకు అనుమతి మంజూరు చేసినట్లు శనివారం వెల్లడించింది. ఒక వినియోగదారుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారులు సూర్య ఫుడ్ అండ్ ఆగ్రో కంపెనీ తయారీ కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో, 'పశువుల దాణాకు మాత్రమే ఉద్దేశించినది' అని స్పష్టంగా రాసి ఉన్న తవుడు బస్తాలను అధికారులు కనుగొన్నారు. మనుషుల వినియోగానికి ఏమాత్రం పనికిరాని ఈ తవుడును, బిస్కెట్లలో ఫైబర్ (పీచుపదార్థం) కోసం ముడిసరుకుగా వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఆరోపణలతో పాటు, సదరు పరిశ్రమలో మరిన్ని లోపాలు ఉన్నట్లు ఎఫ్ఎస్-ఎస్ఏఐ తమ ప్రకటనలో పేర్కొంది. పరిశ్రమ ప్రాంగణంలో అపరిశుభ్రత, పురుగుల నివారణ చర్యలు చేపట్టకపోవడం, ముడిసరుకుల నిల్వలో నిర్లక్ష్యం, సిబ్బంది వ్యక్తిగత శుభ్రత పాటించకపోవడం వంటి అనేక ఉల్లంఘనలను

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక
18 ఆదివారం - అక్టోబర్ 2026

దళితులు, గరిజనులు, మైనార్టీలే 'సర్' అసలైన లక్ష్యం: మధు యాష్కీ

మోదీ ప్రభుత్వం 13 కోట్ల ఓట్లను తొలగించిందన్న మధు యాష్కీ 'సర్' ప్రక్రియ ద్వారా ఈ తొలగింపు జరిగిందని వెల్లడి

రాజ్యాంగ పరిరక్షణ కోసమే తమ పోరాటమని స్పష్టీకరణ ఏఐసీసీ ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ూ×=) పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను అక్రమంగా తొలగించారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన... తొలగించిన ఓట్లలో ఎక్కువ శాతం దళితులు, ఆదివాసీలు, మైనారిటీ వర్గాలకు చెందినవే ఉన్నాయని అన్నారు.

2014లో నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని, దాని పరిరక్షణ కోసమే 2017లో రాహుల్ గాంధీ ప్రొఫెషనల్స్ కాంగ్రెస్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ పోరాటం కాంగ్రెస్ భవిష్యత్తు కోసం కాదని, దేశ ప్రజల భవిష్యత్తు కోసమని ఆయన స్పష్టం చేశారు.

అయితే, ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ చేస్తున్న ఈ ఆరోపణలను భారత ఎన్నికల సంఘం గతంలోనే ఖండించింది. 13 కోట్ల ఓట్లను తొలగించారనడం అవాస్తవమని, ముసాయిదా జాబితాల రూపకల్పన సమయంలో 'నివాసం లేనివారు, చిరునామా మారినవారు, మరణించినవారు, డూప్లికేట్' కేటగిరీ కింద గుర్తించిన వారి సంఖ్య మాత్రమే అదని ఈసీ అక్టోబర్ 2న ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.

ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్ ఫెలోషిప్ ద్వారా మొదటి బ్యాచ్‌లో 50 మందికి, రెండో బ్యాచ్‌లో 100 మంది నిపుణులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్‌గా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు.

బీజేపీకి నచ్చని ఓట్లను తొలగిస్తున్నారు.. 'సర్' ప్రక్రియపై మహేశ్ కుమార్ గౌడ్

'సర్' ప్రక్రియలో లోపాలున్నాయన్న టీపీసీసీ చీఫ్.ఓటర్ల జాబితా సవరణలో నిబంధనలు పాటించడం లేదని విమర్శలు

వ్యక్తి మరణిస్తే ఓటు తొలగించాలని, వేరే ప్రాంతానికి మారితే బదిలీ చేయాలని సూచన ఎన్నికల సంఘం స్వతంత్రతపై ఆందోళన సీఈసీ ఎంపిక కమిటీ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని ఎందుకు తొలగించారని ప్రశ్న

ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్రర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో తీవ్ర లోపాలున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఈ ప్రక్రియలో పారదర్శకత లేదని, తనకు కూడా నోటీసు వచ్చిందని వెల్లడించారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఓటర్ల జాబితా సవరణలో నిబంధనలను సరిగా పాటించడం లేదని విమర్శించారు.ఓ వ్యక్తి మరణిస్తే వారి ఓటును తొలగించాలని, వేరే ప్రాంతానికి మారితే ఓటును బదిలీ చేయాలని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. అయితే, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి నచ్చని ఓట్లను ఏకపక్షంగా తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఈడీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై ప్రయోగిస్తున్న బీజేపీ.. ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా తన రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటోందని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఎన్నికల సంఘం స్వతంత్రతపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామక ప్రక్రియలో చేసిన మార్పులపైనా మహేశ్ గౌడ్ ప్రశ్నలు లేవనెత్తారు. సీఈసీ ఎంపిక కమిటీ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని ఎందుకు తొలగించారని కేంద్రాన్ని ప్రశ్నించారు. స్వతంత్ర సంస్థల విధుల్లో కేంద్రం జోక్యం చేసుకోవడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతుందని హెచ్చరించారు

సిద్దిపేట జిల్లాలోని ఎల్లమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా చేస్తాం: మంత్రి పొన్నం

సిద్దిపేట, అక్టోబర్ 17: హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువును, గ్లాస్ బ్రిడ్జిని, సమీపంలోని గుట్టను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఎల్లమ్మ చెరువు వద్ద చేపట్టిన సుందరీకరణ పనులను, పండుగ ఏర్పాట్లను మంత్రి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సద్దుల బతుకమ్మ వేడుకల కోసం చెరువు వద్ద ఘనంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని.. పట్టణానికి కబడ్డీ అకాడమీతో పాటు స్విమ్మింగ్ పూల్ కూడా మంజూరైనట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పర్యాటక అభివృద్ధి ద్వారా ప్రాంతానికి మరింత గుర్తింపు తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే, 2007లో శంకుస్థాపన చేసిన గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన అడ్డంకులు, సుప్రీంకోర్టు కేసు సమస్యలు తొలగిపోయాయని, ప్రస్తుతం కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ జరుగుతోందని వివరించారు. గౌరవెల్లి ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని.. సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.ూ×ఖ×చీణూ=వ్యవసాయ రంగానికి అవసరమైన విద్యుత్ సరఫరాపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రస్తుత పంట కాలంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు మాత్రమే కాకుండా.. అవసరాన్ని బట్టి రాత్రి వేళల్లో కూడా విద్యుత్ సరఫరా అందించేలా నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. అయితే ముఖ్యమంత్రి సూచించిన విధంగా ప్రజలందరూ విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించాలని పిలుపునిచ్చారు. రాబోయే పంట సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని.. వరి పంటకే పరిమితం కాకుండా నీటి వనరులకు అనుగుణంగా ఇతర పంటలను కూడా సాగు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అర్హులైన పేదలకు ఇళ్లను అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. హుస్నాబాద్ ప్రాంతంలో సాగునీరు, విద్యుత్, పర్యాటకం, గృహ నిర్మాణం వంటి రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ఉక్కుపాదం: డీజీపీ ఆనంద్

హైదరాబాద్, అక్టోబరు 17: మాదక ద్రవ్యాల నిరోధానికి ఎన్నో చర్యలు తీసుకున్నామని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ (ువశ్రీఖఅస్త్రుఖ ణఈ జఎ ూఖుఅఎ) వ్యాఖ్యానించారు. మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం మోపుతున్నామని పేర్కొన్నారు. 2029 డిసెంబర్ 31వ తేదీలోగా డ్రగ్స్ రహిత దేశంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. అందుకోసం ఎన్నో కార్యక్రమాలు, వ్యూహాలను మనం చూడబోతున్నామని తెలిపారు. డ్రగ్స్ హానికరమని.. ఇవి దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని యువతకు డీజీపీ పిలుపునిచ్చారు. రాష్ట్రీయ ఏక్తా దివస్--2026 సందర్భంగా ఈరోజు (శనివారం) ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో జాతీయ మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణలో మాదకద్రవ్యాల నిర్మూలన, డ్రగ్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీజీపీ సీవీ ఆనంద్ హాజరై, ప్రసంగించారు. ఆరు రోజుల క్రితం వివిధ రాష్ట్రాల్లో ఈ ర్యాలీ ప్రారంభమైందని వెల్లడించారు. ఈ ర్యాలీలో ఐదు రాష్ట్రాల వారు పాల్గొన్నారని అన్నారు.ఐదు రోజుల తర్వాత ఈ ర్యాలీ నేడు హైదరాబాద్ చేరుకుందని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. తెలంగాణ నుంచి ఏడుగురు మోటార్ సైకిల్ ర్యాలీలో జాయిన్ అవుతారని చెప్పారు. అక్టోబర్ 30వ తేదీన ఈ ర్యాలీ గుజరాత్ రాష్ట్రం కెవాడియా చేరుకుంటుందని తెలిపారు. ఆరోజు కెవాడియాలో జరిగే సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జన్మదిన వేడుకల్లో పాల్గొంటారని అన్నారు. భారతదేశంలో ఎన్నో సంస్కృతి సంప్రాదాయాలు ఉన్నాయని తెలిపారు. మనం అందరం భారతీయులమని చాటి చెప్పేందుకే ఈ ఏక్తా దివస్ ర్యాలీ నిర్వహిస్తున్నామని వివరించారు. నషా ముక్త్ భారత్ థీమ్ పేరుతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

బిస్కెట్ల తయారీలో పశువుల దాణా.. తయారీ సంస్థపై ఎఫ్ఎస్ఎస్ఏఐ కఠిన చర్యలు!

దేశవ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం పొందిన 'ప్రియగోల్డ్' బిస్కెట్ల తయారీలో పశువుల దాణా వినియోగిస్తున్నట్లు భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) సంచలన ప్రకటన చేసింది. ఈ తీవ్రమైన నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినందుకు గాను, ప్రియగోల్డ్ తయారీ సంస్థ అయిన 'సూర్య ఫుడ్ అండ్ ఆగ్రో లిమిటెడ్'పై ప్రాసిక్యూషన్ ప్రారంభించేందుకు అనుమతి మంజూరు చేసినట్లు శనివారం వెల్లడించింది.ఒక వినియోగదారుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారులు సూర్య ఫుడ్ అండ్ ఆగ్రో కంపెనీ తయారీ కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో, 'పశువుల దాణాకు మాత్రమే ఉద్దేశించినది' అని స్పష్టంగా రాసి ఉన్న తవుడు బస్తాలను అధికారులు కనుగొన్నారు. మనుషుల వినియోగానికి ఏమాత్రం పనికిరాని ఈ తవుడును, బిస్కెట్లలో ఫైబర్ (పీచుపదార్థం) కోసం ముడిసరుకుగా వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు.ఈ ఆరోపణలతో పాటు, సదరు పరిశ్రమలో మరిన్ని లోపాలు ఉన్నట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ తమ ప్రకటనలో పేర్కొంది. పరిశ్రమ ప్రాంగణంలో అపరిశుభ్రత, పురుగుల నివారణ చర్యలు చేపట్టకపోవడం, ముడిసరుకుల నిల్వలో నిర్లక్ష్యం, సిబ్బంది వ్యక్తిగత శుభ్రత పాటించకపోవడం వంటి అనేక ఉల్లంఘనలను గుర్తించినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో, కంపెనీ ఫుడ్ సేఫ్టీ లైసెన్స్‌ను ఇప్పటికే సస్పెండ్ చేశామని, తాజాగా క్రిమినల్ చర్యల్లో భాగంగా ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇచ్చామని వివరించింది.సాధారణంగా ధాన్యాల పైపొర అయిన తవుడును ఆహారంలో ఫైబర్ కోసం వాడుతుంటారు. అయితే, మనుషుల కోసం వాడే 'ఫుడ్-గ్రేడ్' ముడిపదార్థాలకు, పశువుల దాణాకు నాణ్యత, భద్రతా ప్రమాణాల్లో చాలా వ్యత్యాసం ఉంటుంది. పశువుల దాణాగా నిర్దేశించిన పదార్థాలను మనుషుల ఆహారంలో కలపడం చట్టరీత్యా తీవ్రమైన నేరం.ఈ చర్యలు కేవలం ప్రియగోల్డ్ సంస్థకే పరిమితం కాలేదు. ఫుల్ క్రీమ్ మిల్క్ శాంపిల్‌లో డిటర్జెంట్ అవశేషాలు గుర్తించినందుకు 'దొడ్ల డెయిరీ'పై, ఎండు ద్రాక్షలో పురుగుమందులు అవశేషాలు ఉన్నందుకు యూఈఐఆర్ ఆర్గానిక్ ఫుడ్స్‌పై కూడా ప్రాసిక్యూషన్ చర్యలు ప్రారంభించినట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ తెలిపింది.అయితే, ఏయే ప్రియగోల్డ్ బిస్కెట్ వేరియంట్లలో ఈ ఉల్లంఘనలు జరిగాయి, ఏ బ్యాచ్‌లకు ఇది వర్తిస్తుంది అనే వివరాలను ఎఫ్ఎస్ఎస్ఏఐ వెల్లడించలేదు. అలాగే, దేశవ్యాప్తంగా ఆ బిస్కెట్లను వెనక్కి తీసుకోవాలని (రీకాల్) కూడా ఇప్పటి వరకు ఆదేశాలు జారీ చేయలేదు. ఎఫ్ఎస్ఎస్ఏఐ తాజా ఆరోపణలపై సూర్య ఫుడ్ అండ్ ఆగ్రో సంస్థ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం.రైతు సేవ సంకల్ప సభ...

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి శంకర్ గౌడ్ అక్టోబర్ 17



: జగిత్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక ఎల్.ఎల్. గార్డెన్స్‌లో నిర్వహించిన జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ కొలుగూరి దామోదర్ రావు, నూతన కార్యవర్గ సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బూరి మల్లేశం ప్రమాణ స్వీకార మహోత్సవం రైతు సేవా సంకల్ప సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్, పాల్గొన్నారు ముందుగా తెలంగాణ జాతీయ గీతం ఆలపించి అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ.జగిత్యాల పట్టణంలోని మార్కెట్ కు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. దశాబ్ద కాలంగా నిరుపయోగంగా ఉన్న రైతు బజార్‌ను తిరిగి వినియోగంలోకి తీసుకురావడంతో ప్రస్తుతం అది రైతులకు లాభసాటిగా మారిందని పేర్కొన్నారు. అలాగేచల్గల్ వ్యవసాయ మార్కెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1.80 కోట్ల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా జగిత్యాల బీట్ బజార్‌లో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను త్వరలోప్రారంభించనున్నట్లు వెల్లడించారు.బీట్ బజార్ ఎల్ ఎల్ గార్డెన్స్ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ, కొందరు ప్రతిపక్ష సీనియర్ నాయకులు కావాలనే అడ్డంకులు సృష్టించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా జగిత్యాల అభివృద్ధిని ఆపడం ఎవరి వల్లా కాదని అన్నారు.

పట్టణ ప్రజలు, రైతుల సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, రైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నూతన కార్యవర్గ సభ్యులు రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేయాలనిఆకాంక్షించారు.రానున్న ఎల్నినో ప్రభావం దృష్ట్యా రైతులు ఆరుతడి పంటలు సాగు చేసే విధంగా చొరవ చూపాలనిఎల్ నీ నో ప్రభావం వల్ల వర్షాలు తగ్గాయని, కరెంటు ఉత్పత్తి సైతం తగ్గింది అని రైతులు ఆలోచన చేయాలని కోరారు.రైతుల పక్షాన ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే అన్నారుఈ సందర్భంగా మాట్లాడుతూ, నూతనంగా బాధ్యతలు చేపట్టిన పీఏసీఎస్ చైర్మన్ కొలుగూరి దామోదర్ రావు, డైరెక్టర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బూరి మల్లేశం రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ, వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

రైతులకు అవసరమైన రుణాలు, వ్యవసాయ సంబంధిత సేవలను సకాలంలో అందించడంలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. రైతులకు అండగా నిలుస్తూ, వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. రైతుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చొరవ చూపాలని ఆకాంక్షించారు.అలాగే, జగిత్యాల పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రజలకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, అభివృద్ధికి అందరూ సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గజెంగి నందయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి. మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, టీపీసీసీ కార్యదర్శి బండ శంకర్, కౌన్సిలర్ చీటి లక్ష్మీనారాయణ, కో-ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, రౌతు గంగాధర్, రవీందర్ రావు, మాజీ జడ్పీటీసీ పెండెం రాములు, మాజీ ఏఎంసీ చైర్మన్ నక్కల రవీందర్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సదాశివ రావు, చిక్కుల భూమయ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు అదరవేని రాజయ్య, మంచాల మల్లేశం, నట్టి వెంకటేశం, బల్లని సారయ్య, రేగుంట దుబ్బవ్వ, పునుగోటి పురుషోత్తం రావు, నీరటి గంగారెడ్డి, జుంబర్తి శంకర్, బొల్లె గంగయ్య, కేతిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నాగిరెడ్డి గంగారెడ్డి, చమిల్ల మంజుల, సర్పంచులు, ఉప సర్పంచులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





అమ్మవారి కరుణాకటాక్షాలతో కరువు కాటకాలు తొలగిపోవాలి.

సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో రైతుల ఇళ్లలో ఆనందం వెల్లివిరియాలి:
ఇంచర్లలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అచ్చునూరి కిషన్ దంపతులు.
అచ్చునూరి కిషన్ ముదిరాజ్.
మెపా జిల్లా అధ్యక్షుడు.

ములుగు జిల్లా:/(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 17 :

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ములుగు జిల్లా ఇంచర్ల గ్రామంలో అచ్చునూరి కిషన్ దంపతులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణలు, భక్తిపారవశ్యం మధ్య అమ్మవారిని దర్శించుకొని గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అచ్చునూరి కిషన్ మాట్లాడుతూ, అమ్మవారి కరుణాకటాక్షాలతో ఎల్‌నినో ప్రభావం, కరువు కాటకాలు తొలగిపోయి సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షించారు. పాడిపంటలు సమృద్ధిగా పండి రైతుల జీవితాల్లో సిరిసంపదలు వెల్లివిరియాలని, రైతుల ఇళ్లలో ఆనందం నిండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, ప్రతి ఇంటా శాంతి సౌభాగ్యాలు నెలకొనాలని జగజ్జననిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజల కష్టాలు తొలగి, రైతాంగం సుభిక్షంగా ఉండి, గ్రామమంతా ఆధ్యాత్మిక చైతన్యంతో పాటు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ పూజా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముస్నిపెల్లి కుమార్ గౌడ్, సోనవేణి కుమార్, శానవేని సురేష్, చింతల రవీందర్, సోమల్ల అనిల్, బేతెల్లి అవినాష్ రెడ్డి, పూజారి శ్రీనివాస్, మాదాసు శ్రీనివాస్, పెద్ది అశోక్, దేవునూరి నాగరాజు, అచ్చునూరి వంశీ, దేవునూరి జయప్రకాష్, సాయి దేవహర్ష, దేశిని రమేష్, బల్ల మహేష్, భాస్కర్, సదానందం, కుమార్, జలేందర్, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు





మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

మెట్‌పల్లిలో స్నేహా స్కానింగ్ సెంటర్‌ను సందర్శించిన డాక్టర్ రఘు....

మెట్ పల్లి (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 17:

పట్టణంలో డాక్టర్ ఆడెపు స్నేహ, రేడియాలజిస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్నేహా స్కానింగ్ సెంటర్‌ను తెలంగాణ రక్షణ సేన కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రఘు శనివారం సందర్శించారు. ఈ నెల 15వ తేదీన స్నేహా స్కానింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించగా, ఈ సందర్భంగా డాక్టర్ రఘు స్కానింగ్ సెంటర్‌ను సందర్శించి అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. పట్టణ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన ఈ స్కానింగ్ సెంటర్ అందుబాటులోకి రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆడెపు స్నేహకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ స్నేహా స్కానింగ్ సెంటర్ మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.



తాసిల్దార్ కి సన్మానం

మెట్ పల్లి (మణి సాక్షి) న్యూస్అక్టోబర్ 17:

మెట్ పల్లి తాసిల్దార్ ముక్తార్ పాషా ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన మాజీ ఎంపీపీ తోగిటి అంజయ్య జగిత్యాల జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మైనార్టీ నాయకులు సుకూర్ భాయ్, సురకంటి రాజకుమార్ కంది రమేష్ తదితరులు పాల్గొన్నారు



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆర్థిక సాయం....

జగిత్యాల/వెల్గటూర్,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 17:

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కప్పర్రావుపేట గ్రామం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కిషన్‌రావుపేట గ్రామానికి చెందిన శాతరాజుల కొమురయ్య, ముల్కల్ల శ్రీనివాస్ మృతి చెందారు. ఈ ఘటనపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచారం వ్యక్తం చేశారు.మృతుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు తన పిఏ అనిల్ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన మంత్రికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.





దుర్గా నవరాత్రి ఉత్సవాలు దసరా ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి

పెగడపల్లి పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,

జగిత్యాల/ పెగడపల్లి (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 17:.

జిల్లాలోని పెగడపల్లి పోలీస్ స్టేషన్ల సిబ్బంది పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించే క్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్. శనివారం పెగడపల్లి పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, బీట్ వ్యవస్థ అమలు, రౌడీషీటర్ల నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు.అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్పీ ప్రత్యేకంగా ఆరా తీశారు.ప్రస్తుతం జరుగుతున్న దుర్గా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. మండపాల వద్ద భద్రతా చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని, మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు.అదేవిధంగా నేరాల నియంత్రణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, అనుమానాస్పద వ్యక్తులు,



వాహనాల కదలికలపై నిఘా ఉంచాలని అన్నారు. పాత నేరస్తుల కదలికలను గమనిస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన



కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎస్పి వెంట ఎస్.ఐ కుమార స్వామి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి పూలనే పూజించే పండుగ బతుకమ్మ!

- పూలనే పూజించే పండుగకు వేళాయె..!నేడు సద్దుల బతుకమ్మ సంబురం గౌరమ్మను కొలువనున్న ఆడపడుచులు

- జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పల్లెలు, పట్టణాల్లో పండుగ సందడి.పూల సోయగాలతో ముస్తాబవుతున్న బతుకమ్మలు...

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 17:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు జగిత్యాల జిల్లా ముస్తాబవుతోంది. ప్రకృతిలో సహజంగా లభించే రంగురంగుల పూలనే పూజిస్తూ, ప్రకృతిని ఆరాధించే అపురూపమైన పండుగగా బతుకమ్మకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆడపడుచుల ఆత్మీయతకు, కుటుంబ బంధాలకు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేడుకలకు జిల్లాలోని పల్లెలు, పట్టణాలు సిద్ధమవుతున్నాయి. నేడు నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ సంబురాలతో ఎటుచూసినా పూల పరిమళాలు, సంప్రదాయ పాటలు, మహిళల కోలాటాలతో పండుగ వాతావరణం నెలకొననుంది.

పూలతో పేర్చిన ప్రకృతి సౌందర్యం.. బతుకమ్మ

బతుకమ్మ అంటేనే బతుకుకు ప్రతీక.. ప్రకృతికి ఆరాధన.. మహిళల మనసుల్లోని ఆనందానికి ప్రతిబింబం. తంగేడు, గునుగు, బంతి, చామంతి, గుమ్మడి పూలు తదితర రకరకాల పూలతో గుండ్రంగా, వరుసలుగా పేర్చిన బతుకమ్మలు ప్రకృతి అందాలకు అద్దం పడతాయి. ఒక్కో పువ్వు ఒక్కో రంగుతో, ఒక్కో పరిమళంతో బతుకమ్మను మరింత అందంగా తీర్చిదిద్దుతుంది.

పూలను కేవలం అలంకరణ కోసం కాకుండా ప్రకృతి ప్రసాదించిన వరంగా భావించి, వాటినే దేవతా స్వరూపంగా పూజించడం బతుకమ్మ పండుగ ప్రత్యేకత. ప్రకృతిలోని ప్రతి జీవికి, ప్రతి మొక్కకు, ప్రతి పువ్వుకు ఉన్న ప్రాధాన్యాన్ని చాటిచెప్పే ఈ పండుగ పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని కూడా అందిస్తుంది.

ఆడపడుచుల సందడే.. బతుకమ్మకు అందం

సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు, యువతులు సంప్రదాయ వస్త్రధారణలో ముస్తాబై, అందంగా పేర్చిన బతుకమ్మలతో ఒకచోట చేరి వేడుకలను నిర్వహిస్తారు. బతుకమ్మ చుట్టూ వలయాకారంలో నిలబడి చప్పట్లు కొడుతూ సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతారు. తెలంగాణ గ్రామీణ జీవనశైలిని, జానపద కళలను, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకుంటాయి.

పుట్టింటికి వచ్చిన ఆడపడుచులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఇరుగుపొరుగు మహిళలు కలిసి బతుకమ్మను పేర్చి, పాటలు పాడుతూ ఆనందంగా గడపడం ఈ పండుగలోని ప్రత్యేకమైన ఆత్మీయతకు నిదర్శనం. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను నేటి తరం యువతులకు పరిచయం చేస్తూ, తెలంగాణ సంస్కృతిని భావితరాలకు అందించే వేదికగా బతుకమ్మ నిలుస్తోంది.

గౌరమ్మకు పూజలు.. సద్దుల బతుకమ్మకు ప్రత్యేకత

బతుకమ్మ పండుగలో చివరి రోజైన సద్దుల బతుకమ్మకు విశిష్టమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది. మహిళలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను పేర్చి, గౌరమ్మను కొలుస్తారు.

తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, పిల్లలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, పాడిపంటలు



సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థిస్తారు.

సద్దుల బతుకమ్మ సందర్భంగా సంప్రదాయబద్ధంగా పులిహోర, నువ్వుల అన్నం, పెరుగన్నం, కొబ్బరి అన్నం తదితర ప్రసాదాలను తయారుచేసి నైవేద్యంగా సమర్పించడం ఆనవాయితీ. పూజలు, పాటలు, సామూహిక వేడుకలతో మహిళలు పండుగను భక్తిప్రపత్తులతో జరుపుకుంటారు. అనంతరం సంప్రదాయ ఆచారాల ప్రకారం బతుకమ్మలను నిమజ్జనం చేసి, గౌరమ్మకు వీడ్కోలు పలుకుతారు.

జగిత్యాల జిల్లా అంతటా పండుగ సందడి

సద్దుల బతుకమ్మను పురస్కరించుకుని జగిత్యాల జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో మహిళలు పండుగ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పూల కొనుగోళ్లు, బతుకమ్మల తయారీ, పూజా సామగ్రి సేకరణతో మార్కెట్లు సందడిగా మారనున్నాయి. మహిళలు తమకు నచ్చిన రంగురంగుల పూలను సేకరించి, సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మలను అందంగా పేర్చేందుకు సిద్ధమవుతున్నారు.

గ్రామాలు, పట్టణాల్లోని ప్రధాన కూడళ్లు, ఆలయాల పరిసరాలు, బతుకమ్మలను ఆడుకునే ప్రదేశాల్లో పండుగ వాతావరణం నెలకొననుంది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు మహిళలందరూ ఉత్సాహంగా పాల్గొంటూ బతుకమ్మ సంబురాలను వైభవంగా నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు.

బతుకమ్మ వేడుకలు కేవలం ఒక మతపరమైన ఆచారానికి మాత్రమే పరిమితం కావు. ఇవి మహిళల సామాజిక ఐక్యతకు, పరస్పర సహకారానికి, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తాయి. ఒకే చోట చేరి పాటలు పాడటం, సంప్రదాయాలను పంచుకోవడం ద్వారా కుటుంబాల మధ్య, గ్రామాల మధ్య సత్సంబంధాలు మరింత బలపడతాయి.

ప్రకృతిని ప్రేమిద్దాం.. సంప్రదాయాన్ని కాపాడుకుందాం

ప్రకృతి ప్రసాదించిన పూలతో పండుగను జరుపుకునే బతుకమ్మ మనకు ప్రకృతితో కలిసి జీవించాలనే సందేశాన్ని అందిస్తుంది. పూలను పెంచడం, చెట్లను సంరక్షించడం, పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడం వంటి అలవాట్లను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తుంది.

బతుకమ్మ వేడుకల సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, సహజసిద్ధమైన పూలను ఉపయోగించడం, వేడుకలు నిర్వహించే ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడం, నిమజ్జనం అనంతరం పూల వ్యర్థాలను సక్రమంగా తొలగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించవచ్చు.

తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ ఓ జీవన ప్రతీకతెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, సాంస్కృతిక వైభవానికి బతుకమ్మ పండుగ అద్దం పడుతుంది. పూలతో పేర్చిన బతుకమ్మలో ప్రకృతి అందాలు కనిపిస్తే, దాని చుట్టూ పాడే పాటల్లో తెలంగాణ జీవన గమనం వినిపిస్తుంది. మహిళల చేతుల్లో అందంగా రూపుదిద్దుకున్న బతుకమ్మలు మన సంస్కృతి సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెబుతాయి.నేటి సద్దుల బతుకమ్మ వేడుకలతో జగిత్యాల జిల్లా పూల సోయగాలతో, సంప్రదాయ పాటలతో, ఆడపడుచుల ఆనందోత్సాహాలతో కళకళలాడనుంది. గౌరమ్మను భక్తిశ్రద్ధలతోపూజిస్తూ, కుటుంబ సౌభాగ్యాన్ని కోరుకుంటూ మహిళలు బతుకమ్మ సంబురాల్లో పాల్గొననున్నారు.పూలను పూజించే పండుగ.. ప్రకృతిని ఆరాధించే పండుగ.. ఆడపడుచుల ఆత్మీయతను చాటే పండుగ.. అదే మన బతుకమ్మ పండుగ!బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా, ప్రకృతి పరిరక్షణకు స్ఫూర్తిగా, మహిళల ఐక్యతకు నిదర్శనంగా తరతరాల పాటు వర్ధిల్లాలని ఆకాంక్షిద్దాం.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన మల్యాల ఆల్ఫోర్స్ స్కూల్ విద్యార్థులు

జగిత్యాల/మల్యాల (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 17:

మల్యాల మండలం: జగిత్యాల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీల్లో మల్యాల ఆల్ఫోర్స్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో ముగ్గురు విద్యార్థులు తమ తమ విభాగాల్లో గోల్డ్ మెడల్స్ సాధించడంతో పాటు, రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న కరాటే పోటీలకు ఎంపికయ్యారు.విజేతల పి. నిష్విత్ (అండర్-17): 74 కేజీల విభాగం వరుణ్ తేజ్ (అండర్-17): 70 కేజీల విభాగం టి. సాత్విక్ (అండర్-14): 50 కేజీల విభాగం.ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, పాఠశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేలా ప్రోత్సహిస్తూ, వారి ప్రతిభను వెలికితీసేందుకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు నిరంతరం కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు.జిల్లాస్థాయిలో సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఆల్ఫోర్స్ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విద్యార్థులు విజయాలు సాధించి పాఠశాలకు, జగిత్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



మూడు దశల్లో సమగ్ర భూసర్వే 285 గ్రామాల్లో సర్వే పూర్తి..

అభ్యంతరాల స్వీకరణకు నోటీసులు జారీలివచ్చేనెల చివరినాటికి మొదటి దశ పూర్తికి సన్నాహాలు
మరో 400 రోవర్ల కొనుగోలుకు టెండర్లు ఖరారు పాలేరు నియోజకవర్గంలో త్వరలో భూదార్ పట్టాల పంపిణీ
రెవెన్యూ అధికారుల సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి....

హైదరాబాద్: (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 17:



రాష్ట్రంలో భూ సమస్యలు, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపుతూ ప్రతి భూకమతానికి కచ్చితమైన హద్దులు నిర్ణయించి, భూ యాజమాన్య హక్కులపై స్పష్టత కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వేను మూడు దశల్లో పూర్తి చేస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇప్పటికే 285 రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తి చేసి భూ యజమానుల నుంచి అభ్యంతరాల స్వీకరణకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు ఇప్పటికే ఉన్న 411 రోవర్లకు అదనంగా మరో 400 రోవర్ల కొనుగోలుకు టెండర్లు ఖరారయ్యాయని పేర్కొన్నారు. భూ సర్వేలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి సంతృప్తే ప్రాధాన్యంగా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా భూ సమస్యలు లేని తెలంగాణ నిర్మాణం కోసం ప్రభుత్వం సమగ్ర రీసర్వేకు శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ అధికారులతో భూ సర్వే పురోగతిపై నిర్వహించిన సుదీర్ఘ సమీక్షలో ఆయన మాట్లాడారు.

రాష్ట్రంలో మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలకు గానూ తొలి దశలో హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాలలో జిల్లాకు 70 గ్రామాల చొప్పున ఎంపిక చేసి, నక్షాలు అందుబాటులో లేని గ్రామాలను కూడా కలుపుకొని మొత్తం 2,720 గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 285 గ్రామాల్లో సర్వే పూర్తయిందని వెల్లడించారు.

భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది అతని జీవనాధారమని మంత్రి పేర్కొన్నారు. ప్రతి అంగుళం భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్, ప్రతి రైతుకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ యాజమాన్య హక్కులపై స్పష్టత తీసుకురావడంతో పాటు తరతరాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు పరిష్కారం చూపడంలో సమగ్ర రీసర్వే కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ 1936 నాటి నిజాం కాలం సర్వే రికార్డులే ప్రధాన ఆధారాలుగా ఉన్నాయని, కాలక్రమేణా భూముల విభజనలు, సర్వే నంబర్ల ఉపవిభాగాలు పెరగడం, పట్టణీకరణ విస్తరించడం, పరిపాలనా సరిహద్దుల్లో మార్పులు చోటుచేసుకోవడం వంటి కారణాలతో భూముల అసలు హద్దులపై స్పష్టత కొరవడిందన్నారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శాస్త్రీయ పద్ధతుల్లో సమగ్ర రీసర్వే చేపడుతున్నట్లు వివరించారు.గతంలో భూముల కొలతలకు ఉపయోగించిన గొలుసులు, కర్రలు, క్రాస్‌స్టాఫ్, మెజరింగ్ టేపుల వంటి సంప్రదాయ పరికరాలకు స్వస్తి పలుకుతూ డీజీపీఎస్, రోవర్లు, జీఐఎస్, క్యూజీఐఎస్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. వీటి ద్వారా భూముల కొలతల్లో కచ్చితత్వం పెరగడంతో పాటు సర్వే వివరాలను డిజిటల్ రూపంలో భద్రపరిచి, భవిష్యత్తులో సరిహద్దులపై వివాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవచ్చన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా రీసర్వే పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం అవసరమైన సాంకేతిక పరికరాలను సమకూరుస్తోందని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇప్పటికే 411 రోవర్లను కొనుగోలు చేశామని, అదనంగా మరో 400 రోవర్ల కొనుగోలుకు టెండర్లు ఖరారయ్యాయని వెల్లడించారు. రోవర్ల వినియోగంతో భూముల సర్వేను వేగంగా, కచ్చితత్వంతో నిర్వహించేందుకు వీలవుతుందని చెప్పారు.

రీసర్వే పూర్తయిన తర్వాత ప్రతి భూకమతానికి కచ్చితమైన సరిహద్దులను నిర్ణయించి, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఆధార్ తరహాలో ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపునిచ్చేలా భూదార్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు.

డీజీపీఎస్ ద్వారా సేకరించిన సర్వే సమాచారాన్ని క్యూజీఐఎస్ సాఫ్ట్‌వేర్‌లో నిక్షిప్తం చేసి భూ భారతి పోర్టల్‌లో నమోదు చేస్తామన్నారు. తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వే నంబర్లు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 2 కోట్ల 29 లక్షలకు పెరిగిందని వివరించారు. రాష్ట్రంలోని అన్ని సర్వే నంబర్లకు దశలవారీగా భూదార్ నంబర్లు కేటాయించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించిందని తెలిపారు.

త్వరలో పాలేరులో భూదార్ పట్టాల పంపిణీరీసర్వే ద్వారా ప్రతి భూకమతానికి కచ్చితమైన సరిహద్దులు, ప్రత్యేక సర్వే పటాలు సిద్ధమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా భూ యాజమాన్య హక్కులపై స్పష్టత పెరగడంతో పాటు భవిష్యత్తులో భూముల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లమ్యుటేషన్ల సమయంలో ఎదురయ్యే సమస్యలను తగ్గించేందుకు వీలవుతుందన్నారు.

తన సొంత నియోజకవర్గమైన పాలేరులోని నేలకొండపల్లి మండలం కొంగర గ్రామ పరిధిలో ఉన్న మొత్తం 665 ఎకరాలలో వందశాతం రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని త్వరలో భూదార్ పట్టాల పంపిణీ చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు.భూ రీసర్వేలో అధికారులు తప్పనిసరిగా అనుసరించాల్సిన విధానాలపై మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో సర్వే నిర్వహించేందుకు వెళ్లే ముందు సంబంధిత పట్టాదారులకు విధిగా ముందస్తు నోటీసులు ఇవ్వాలని సూచించారు. సర్వే నిర్వహించే విషయం భూ యజమానులకు ముందుగానే తెలియజేయడం ద్వారా వారు అందుబాటులో ఉండి తమ భూముల హద్దులను నిర్ధారించుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. సర్వేకు ఒకటి రెండు రోజుల ముందు ఆయా గ్రామాల్లో తప్పనిసరిగా చాటింపు చేయాలని సూచించారు.

అదేవిధంగా, గ్రామాల్లోని ప్రభుత్వ భూములకు స్పష్టమైన మార్కింగ్ చేయాలని, గ్రామకంఠం హద్దులను నిర్ధారించిన తర్వాతే సర్వే చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూములు, గ్రామకంఠం పరిధుల విషయంలో ఎలాంటి గందరగోళానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో స్పష్టత తీసుకురావాలని సూచించారు.సర్వే పూర్తయిన గ్రామాల్లో భూ యజమానుల అభ్యంతరాలను నిబంధనల ప్రకారం స్వీకరించి, పరిశీలించి పరిష్కరించాలని మంత్రి తెలిపారు. సర్వే ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.భూ రీసర్వేను అధికారులు కేవలం ప్రభుత్వ విధిగా భావించకుండా, ప్రజల జీవితాలను ప్రభావితం చేసే అత్యంత కీలక బాధ్యతగా గుర్తించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో, అంకితభావంతో పనిచేసి రీసర్వేను విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారుసర్వే సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, భూ యజమానులు సంతృప్తి చెందేలా ప్రతి చర్య చేపట్టాలని స్పష్టం చేశారు. ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజా కోణంలోనే ఆలోచించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు.

ఎల్‌నినో ప్రభావం ఎంత తీవ్రంగా ఉన్నా తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నాం: మంత్రి సీతక్క

- తాగునీటి అవసరాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి
- అత్యవసర పంపులు సిద్ధం చేయాలి.. పైప్‌లైన్ లీకేజీలను తక్షణమే అరికట్టాలి
- నవంబర్ మొదటి వారంలో జిల్లా కలెక్టర్లతో సమీక్షలు.. 23న సింగూరు రిజర్వాయర్‌పై ప్రత్యేక సమావేశం..

హైదరాబాద్(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 17:

ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు ఎలా ఉన్నా రాష్ట్రంలో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేస్తున్నామని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. తాగునీటి అవసరాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ మంచినీటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు.ఎర్రమంజిల్‌లోని గ్రామీణ తాగునీటి సరఫరా కార్యాలయంలో శని వారం మంత్రి సీతక్క ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తాగునీటి సరఫరాపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రిజర్వాయర్ల వారీగా నీటి నిల్వలు, ప్రస్తుత తాగునీటి సరఫరా పరిస్థితులు, రానున్న వేసవిలో ఎదురయ్యే అవసరాలు, వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్, ఈ ఎన్ సి. కృపాకర్ రెడ్డి, వివిధ స్థాయిలకు చెందిన చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

తాగునీటికే మొదటి ప్రాధాన్యత

నవంబర్ 1వ తేదీలోపు సాగునీటి అవసరాలు తీరిన అనంతరం రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించేలా ప్రణాళిక రూపొందించాలని మంత్రి సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు డెడ్ స్టోరేజీ స్థాయికి చేరినా సరఫరాకు ఆటంకం కలగకుండా అత్యవసర పంపులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అవసరమైన పంపులను సమీకరించి కనీసం 100 పంపులను అందుబాటులో ఉంచాలని, పనిచేయని పంపులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని స్పష్టం చేశారు.

గ్రామస్థాయి నుంచే వేసవి కార్యాచరణ

రానున్న యాసంగి సీజన్‌లో ఆరుతడి పంటలకు ప్రాధాన్యతనిచ్చేలా రైతులకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. నవంబర్ మొదటి వారంలో జిల్లా కలెక్టర్లతో కలిసి గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు సమీక్షలు నిర్వహించి వేసవి కార్యాచరణను వేగవంతం చేయాలన్నారు. రెండో వారంలో మండల స్థాయిలో తాగునీటి అవసరాలపై అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రతి గ్రామం, ప్రతి ఆవాస ప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకొని హ్యాబిటేషన్‌ల వారీగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, స్థానికంగా అందుబాటులో ఉన్న తాగునీటి వనరులను ముందుగానే గుర్తించి వినియోగానికి సిద్ధం చేయాలని చెప్పారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాల పనులను పూర్తి చేయాలని, అవసరమైన చోట చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

పైప్‌లైన్ లీకేజీలపై నిర్లక్ష్యం వద్దు

అందుబాటులో ఉన్న నీటిని ప్రతి చుక్కా విలువైనదిగా భావించి పొదుపుగా వినియోగించుకోవాలని మంత్రి సీతక్క అన్నారు. తాగునీటి పైప్‌లైన్లలో లీకేజీలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని, ఇతర శాఖలు రోడ్డు మరమ్మతులు, నిర్మాణ పనులు చేపట్టే సమయంలో తాగునీటి పైప్‌లైన్లు దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

నిర్మాణ పనుల కారణంగా పైప్‌లైన్లు దెబ్బతింటే సంబంధిత శాఖలే బాధ్యత వహించేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పైప్‌లైన్లు దెబ్బతిన్న సందర్భాల్లో వెంటనే మరమ్మతులు పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్వహణ, పైప్‌లైన్ మరమ్మతులకు అవసరమైన నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ఇందుకోసం నిబంధనల మేరకు వి బి. జి. రామ్ జి. నిధులను ఉపయోగించుకోవచ్చని తెలిపారు.

అత్యవసర నిధులతో తక్షణ చర్యలు

తాగునీటి సమస్యలు తలెత్తే ప్రాంతాల్లో ఆలస్యం లేకుండా చర్యలు చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ల వద్ద అందుబాటులో ఉన్న అత్యవసర నిధులతో పాటు ఎస్ డి ఎఫ్. నిధులను కూడా నిబంధనల ప్రకారం వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. ఎక్కడైనా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడితే వెంటనే స్పందించేలా కంటింజెన్సీ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

సింగూరు ప్రభావిత జిల్లాలపై ప్రత్యేక సమీక్ష

సింగూరు రిజర్వాయర్ మినహా ఇతర రిజర్వాయర్లలో తాగునీటి అవసరాలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన నీటి నిల్వలు ఉన్నాయని మంత్రి తెలిపారు. సింగూరు రిజర్వాయర్‌పై ఆధారపడిన జిల్లాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఈ నెల 23న ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ముందస్తు ప్రణాళికలు, నీటి వనరుల సమర్థ వినియోగం, నిరంతర పర్యవేక్షణతో రానున్న వేసవిలోనూ ప్రజలకు మంచినీటి సమస్యలు రాకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.





ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంక్షేమంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల అందజేత.....

కాజిపేట్ (మణి సాక్షి) రిపోర్టర్ శ్రావణ్ అక్టోబర్ 17:

.

హనంకొండ అంబేద్కర్ భవనంలో పేదల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది . వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనంకొండ లోని అంబేద్కర్ భవనంలో పశ్చిమ నియోజకవర్గానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మానసా రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్ అబుబక్కర్ హనంకొండ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ సింగారపు రవి ప్రసాద్, 48 డివిజన్ అధ్యక్షుడు చందు. పి శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



పట్టభద్రుల ఓటరు నమోదుకు ముందుకు రావాలి

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
శ్రీరామోజు శ్రీనాథ్ గారి ఆధ్వర్యంలో

కాజిపేట్ (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి: శ్రవణ్ అక్టోబర్ 17:

అర్హులైన ప్రతి ఒక్కరు పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని మాజీ ప్రభుత్వ చీ విప్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు కాజీపేట్ దర్గా 48 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉచిత ఓటరు నమోదు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలను శాశ్వతమండలిలో సమ్మర్ధవంతంగా ప్రస్తావించడానికి వారి ఓటు హక్కు కీలకమన్నారు ఓటర్ నమోదుపై అవగాహన లేని అర్హులైన పట్టభద్రులకు సహకారం అందించేందుకు ఉచిత కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు పట్టభద్రులు యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ 48 డివిజన్ ఇంచార్జ్ మాజీ డివిజన్ అధ్యక్షుడు సీనియర్ నాయకులు కార్యకర్తలు పట్టబద్రులు పాల్గొన్నారు



